Dr.BRR Government Degree College Jadcherla
Mahabubnagar (DIST), Telanagana State, India-509301
(Accredited by NAAC with "B++" Grade,
An ISO 9001-2015 Institution
Affiliated to Palamuru University)

Department of History

# STUDENT STUDY PROJECT
ON
# "KollapurSamstanam a Historical view"

VI Semester
Academic Year 2022-23

# STUDENT STUDY PROJECT

**ON**

**"KollapurSamstanam a Historical view"**

**Submitted to**

# Department of History

**Dr.BRR Government Degree College Jadcherla**
**Mahabubnagar (DIST), Telanagana State, India-509301**
**(Accredited by NAAC with "B++" Grade,**
**An ISO 9001-2015 Institution**
**Affiliated to Palamuru University)**

**VI Semester**
**Academic Year 2022-23**

**C Beeraiah**
Assistant Professor of History
Dr.BRR Government College
Jadcherla-509301
Mahabubnagar District
Telangana State, India.

---

# CERTIFICATE

This is to certify that the project work entitled **"KollapurSamstanam a Historical view"** is a bonafide work done byD.SaikumarL. Vishnu kumarP. RaghavenderP. VaraprasdB.Naresh C.Thaikumarthe students of VI semesterBAunder my supervision in History at the Department of HistoryDr.BRR Government College Jadcherla during 2022-23 and the work has not been submitted in any other college or University either part or full for the award of any degree.

**Place:** Jadcherla
**Date:** 24/05/2023

**C.Beeraiah**
**Assistant Professor of History**

**Signature of External examiner**

**Signature of Internal examiner**

# DECLARATION

We hereby declare that the project work entitled with **"KollapurSamstanam a Historical view"** is a genuine work done by us under the supervision of Sri C **Beeraiah**Assistant .Professor, Department of History, Dr.BRRGovt.degreeCollege,and it has not been under the submission to any other Institute /University either in part or in full, for the award of any degree.

| NAME OF THESTUDENT | CLASS | H.T.NUMBER | SIGNATURE |
|---|---|---|---|
| D.Saikumar | III -BA | 20033006129523 | D. Sai |
| L. Vishnu kumar | III- BA | ~~200330064455629~~ 20033006129529 | |
| P. Raghavender | III -BA | 20033006156516 | |
| P. Varaprasd | III -BA | 20033006129022 | |
| B.Naresh | III -BA | 20033006129512 | B. Naresh |
| C Thai kumar | III -BA | 20033006129522 | |


# ACKNOWLEDGMENTS

We express our heartfelt gratitude, respect and indebtedness to Sri C.Beeraiah Assistant Professor, Department of History, Dr.BRR Government College Jadcherla for the valuable guidance ,encouragement and timely suggestions with immense patience throughout the period of work ,without which it would not have been possible to complete the work.

We express deep sense of gratitude to Dr AppiyaChinnamma, Principal of Dr BRR Government degree college Jadcherla for permitting us to do this work and also for moral and technical support during the period of our project work.

| NAME OF THESTUDENT | CLASS | H.T.NUMBER | SIGNATURE |
|---|---|---|---|
| D.Saikumar | III -BA | 20033006129523 | [illegible] |
| E. Vishnu kumar | III- BA | ~~200330064455629~~ 20033006129529 | E. [illegible] |
| P. Raghavender | III -BA | 20033006156516 | |
| P. Varaprasd | III -BA | 20033006129022 | |
| B.Naresh | III -BA | 20033006129512 | B. Naresh |
| C.Thaikumar | III -BA | 20033006129522 | [illegible] |

# జటప్రోల్ ( కొల్లాపూర్ ) సంస్థానం



Kollapur samsthanam and historical viwe

Introduction: (పరిచయం)

, తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలానికి చెందిన పట్టణం.


ఇది సమీప పట్టణమైన వనపర్తి నుండి 45 కి. మీ. దూరంలో ఉంది.2016 అక్టోబరు 11 న చేసిన తెలంగాణ జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ముందు ఈ గ్రామం పాత మహబూబ్ నగర్ జిల్లా లోని ఇదే మండలంలో ఉండేది. సురభి సంస్థానాధీశుల వలన ఈ పట్టణం అభివృద్ధి చెందింది. 2011 జూన్ 15న ఈ పట్టణం మేజర్ గ్రామపంచాయతి హోదా నుంచి కొల్లాపూర్ పురపాలకసంఘంగా మార్చబడింది.

జటప్రోలు సంస్థానము మహబూబ్ నగర్ జిల్లాలో కృష్ణానది తీరాన వెలిసిన ఒక అత్యంత ప్రాచీనమైన చారిత్రక సంస్థానము. ఈ సంస్థానాధీశులు కొల్లాపూరును రాజధానిగా చేసుకొని పరిపాలించడం వల్ల ఈ సంస్థానాన్ని కొల్లాపూరు సంస్థానమనికూడా వ్యవహరిస్తారు.

వీరు మొదట జటప్రోలు రాజధానిగా పాలించి తర్వాత కొల్లాపూర్, పెంట్లవెల్లి రాజధానులుగా పాలించారు. ఈ సంస్థానం కృష్ణా నది ఒడ్డున ఉన్న సువిశాలమైన నల్లమల అటవీ ప్రాంతమందు విస్తరించి ఉండేది. వీరి పాలన ఎప్పుడు ప్రారంభమైందనే విషయం ఖచ్చింతంగా వెలుగులోకి రాలేదు. అయితే చారిత్రక పరిశోధకుల ప్రకారం సా.శ.6-7 వ శతాబ్దిలో వీరి పాలన ప్రారంభమైనట్లు తెలుస్తుంది. పాలకులందరూ సురభి వంశస్థులే. అందుకే వీరికి సురభి సంస్థానాధీశులందురు. ఈ సంస్థానములో క్రీ.పూ. 2వ శతాబ్దముకు చెందిన పురావస్తు సంపదల ఆనవాళ్లు ఉన్నాయి.

1500 సంవత్సరాలకు పూర్వము కట్టించిన అనేక వందల పురాతన దేవాలయములను నేటికీ ఇక్కడ చూడ వచ్చును. కృష్ణా నది ఒడ్డునే కల సోమశిల దేవాలయం ఈ సంస్థానానికే చెందినది. నిజాము యొక్క పరిపాలనలో జటప్రోలు సంస్థానము చెప్పుకోదగిన పాత్ర పోషించింది.

స్వాతంత్ర్య సమరయోధుడు మందుముల నర్సింగరావు ఈ సంస్థానాధీశుల బంధువే.ఇతను కొల్లాపూర్ నుంచి ఎన్నికై మంత్రి పదవి కూడా చేపట్టాడు.



కొల్లాపూరులోని సంస్థానపు రాజభవనము

పిల్లలమర్రి బేతల రెడ్డి / నాయుడు జటప్రోలు సంస్థానాధీశుల యొక్క మూలపురుషుడే కాక, గంజాం జిల్లాలోని బొబ్బిలి రాజ వంశము, గోదావరి జిల్లాలోని పిఠాపురం, కృష్ణా జిల్లా లోని మల్లేశ్వరం, నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి మొదలైన రాజ వంశములకు మూలపురుషుడని భావిస్తారు. 15వ శతాబ్దం చివరిలో ఈ వంశానికి చెందిన మాదానాయుడు కృష్ణా, తుంగభద్ర సంగమ సమీపంలోని జటప్రోలు ప్రాంతానికి వచ్చి అక్కడ కోటను కట్టడం ప్రారంభించాడు.

మూడు తరాల తర్వాత ఈయన వారసులలో ఒకడైన మల్ల భూపతినాయుడు 1507లో విజయనగర రాజులనుండి ఈ ప్రాంతాన్ని పాలించడానికి సనదు (ప్రభుత్వ ఉత్తర్వు) ను పొందాడు. కృష్ణదేవరాయల పట్టాభిషేకానికి వెలుగోటి నాయకునిగా విచ్చేసిన సామంతుడు ఈయనేనని చరిత్రకారుల అభిప్రాయం.

కాకతీయ, విజయనగర సామ్రాజ్యాలు ఈ సంస్థానాధీశులకు సైనిక పోషణకై పట్టాలిచ్చారు. కానీ ఆయా సామ్రాజ్యల పతనం చెందినప్పుడు సంస్థానాధీశులు చాకచక్యంతో తమ రాజ్యాన్ని నిలబెట్టుకొని దక్షిణాపథంలో కొత్తగా ఆవిర్భవించిన శక్తులతో మనగలిగారు.

1513లో అప్పుడే కొత్తగా ఏర్పడిన గోల్కొండ సామ్రాజ్యంపై దండయాత్రకు సన్నాహాలు చేస్తూ, కృష్ణదేవరాయలు యుద్ధబలగాలను బేరీజు వేయటానికి, ఇతర సామంతులతో పాటు జటప్రోలు రాజు వెలుగోటి యాచమ

నాయున్ని కూడా పిలిపించాడు. ఆ సంవత్సరం రాయచూరు అంతర్వేదిలో జరిగిన యుద్ధంలో జటప్రోలు సంస్థానము కూడా పాల్గొన్నది

## Objectives: (లక్ష్యాలు)

1. కొల్లాపూర్ సంస్థానం గురించి తెలియజేయడం
2. కొల్లాపూర్ సంస్థానంలోని సంస్కృతి సంప్రదాయాల గురించి తెలియజేయడం
3. కొల్లాపూర్ సంస్థానం రాజుల పరిపాలన విషయాల గురించి తెలియజేయడం
4. కొల్లాపూర్ సంస్థానం రాజులు వారి శాసనాల గురించి మత సంస్కరణల గురించి తెలియజేయడం
5. సురభి వంశస్థుల యొక్క జీవనశైలి గురించి తెలియజేయడం
6. సంస్థానం రాజులు ప్రజలకు చేసినటువంటి సంస్కరణల గురించి తెలియజేయడం.

## Reviwe of leterature: (సమీక్ష)

1. తెలుగు భాషా చరిత్ర ప్రొఫెసర్" వెలుముల సిమ్మన్న "ఈయన కొల్లాపూర్ సంసారం గురించి పరిపాలన వివరాల గురించి తెలియజేయడం జరిగింది
2. కర వీర మహాత్యం రచయిత "ఎంవి సుబ్రమణ్యం"కొల్లాపూర్ సంస్థల యొక్క చుట్టుపక్కల దేవాలయాల గురించి వివరించడం జరిగింది
3. తెలుగు · అకాడమీ బుక్స్ లైబ్రరీ లైబ్రరీ నీ సంప్రదించి అక్కడ ఉన్నటువంటి అకాడమీ బుక్స్ లో నుంచి
4. కొల్లాపూర్ సంస్థానానికి సంబంధించిన అన్ని విషయాలను వెలికి తీసి రాయడం జరిగింది
5. కొన్ని ఇంటర్నెట్ నుంచి సేకరణ ఇంటర్నెట్లో సెర్చ్ చేయడం వల్ల సమాచారం మొదలైన అంశాల గురించి కొల్లాపూర్ సంస్థ విషయాల గురించి తెలియడం జరిగింది

6. లైబ్రరీ నుంచి సేకరణ దగ్గర్లో ఉన్న లైబ్రరీకి వెళ్లి కొంత వరకు సమాచారాన్ని సేకరించి అలాగే కాలేజీ లైబ్రరీలో మిగతా సమాచారాన్ని సేకరించి అక్కడున్న బుక్స్ ను స్టడీ చేయడం జరిగింది

## Methadology: పద్ధతి, విధానం

1. "సోర్సెస్ ఆఫ్ డేటాను" ఎంచుకోవడం జరిగింది.
2. "ఇంటర్నెట్ ద్వారా డేటాను" తీసుకోవడం జరిగింది.
3. ఊరికి దగ్గరలో ఉన్న గ్రంథాలయానికి వెళ్లి డేటాను తెలుసుకోవడం జరిగింది.
4. "కాలేజీ గ్రంథాలయంలోకి" వెళ్లి అక్కడున్నటువంటి బుక్స్ ని సేకరించి అక్కడ ఉన్నటువంటి బుక్స్ లో ఉన్నటువంటి సమాచారాన్ని సేకరించడం జరిగింది.
5. "న్యూస్ పేపర్ ద్వారా జనరల్ స్టడీ పేపర్ ద్వారా "సమాచారాన్ని సేకరించడం జరిగింది.
6. పూర్వం మా ఇంటర్మీడియట్ హిస్టరీ లెక్చరర్ గారిని సంప్రదించి కొల్లాపూర్ సంస్థానం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.

## Description of study:( అధ్యయం యొక్క వివరణ )

ఔరంగజేబు దక్షిణాపథంపై దండెత్తి కుతుబ్‌షాహీలను ఓడించినప్పుడు స్థానిక రాజవంశాలను నిర్మూలించక, వాటిని తన నియమించిన దండనాయకుని ఆధీనంలో వీటిని తన రాజ్యంలో సామంతులుగా విలీనం చేసుకున్నాడు.

అప్పటి నుండి జటప్రోలు సంస్థానం యొక్క స్వాధికారత, ప్రాబల్యం పెరగటం ప్రారంభమైంది. అప్పటి సంస్థానాధీశుడు గోపాలరావు జటప్రోలు యొక్క ప్రాబల్యాన్ని దక్షిణాన జటప్రోలు నుండి ఉత్తరాన పానగల్, యల్లల్ల వరకు విస్తరించి పటిష్ఠపరచాడు.

1694లో సంస్థానాధీశుడైన నరసింగరావు మొఘులులపై తిరుగుబాటు చేసి మొఘులుల మల్లయోధున్ని బంధించి, గంజికోట (గండికోట), శ్రీకాకుళంపై ఆధిపత్యం కావాలని పట్టుబట్టాడు. మొఘులులు ఈయన్ను తృప్తిపరచడానికి వీటిపై అధికారమిచ్చారు. జటప్రోలుకు తొంభై మైళ్ళు దక్షిణాన ఉన్న గండికోటను అడగటంలోని అర్థం ఉంది కానీ, ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం అడగటానికి హేతువు తెలియుటలేదు.



19వ శతాబ్దం చివరలో జటప్రోలు సంస్థాధీశునికి సంతానము కలుగక వారసుడు లేని పరిస్థితి వచ్చింది. అప్పటికే పొరుగు సంస్థానాలైన వనపర్తి, గద్వాలలో జరుగుతున్న వారసత్వపు పోరులను గమనించిన జటప్రోలు రాజు, ముందు జాగ్రత్త చర్యగా వెంకటగిరి రాజకుమారున్ని దత్తత పుచ్చుకున్నాడు.

ఈయన జటప్రోలు రాజా సింహాసనము అధిరోహించిన తర్వాత తన అసలు పేరు నవనీతకృష్ణ యాచేంద్రను విడిచి రాజా వెంకట లక్ష్మణరావు బహుదూర్ అనే పట్టము స్వీకరించాడు.

ఆయనకు ఇద్దరు కుమార్తెలు. ఇతని హయాములో వాజపేయయాజుల రామసుబ్బరాయ కవి ఆస్థాన కవిగా ఉన్నాడు. వెంకట లక్ష్మణరావు 1929లో మరణించాడు.



జటప్రోలు సంస్థానానికి చెందిన రథం
(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మ్యూజియం లో భద్రపరచినది)

జటప్రోలు సంస్థానాన్ని సుమారు పదహారు తరాలుగా కొన్ని శతాబ్దాల పాటు పరిపాలన కొనసాగించిన 'సురభి' రాజులంటే కొల్లాపూర్ ప్రాంత జనులకు వల్లమాలిన అభిమానం.

వీరి పరిపాలన 7, 8 వందల సంవత్సరాల క్రితం నుంచే ప్రారంభమైనట్లు చరిత్రకారులు చెబుతారు. కొల్లాపూర్ ప్రాంతంలో చారిత్రక భవనాలు, దేవాలయాలతో పాటు అనేకం సురభి రాజ వంశీయులు నిర్మించినవే.

జటప్రోలు సంస్థానాధీశుల కోటను మల్ల నాయుడు నిర్మించగా, సింగపట్నంలోని నృసింహ సాగరాన్ని సింగమనాయుడు, పెంట్లవెల్లి గ్రామంలోని కోటను, చెరువును, శివ కేశవాలయాన్ని చిన్నమాధవ రావు, కొల్లాపూర్ కోటను ప్రథమ వేంకటలక్ష్మా రావు, జటప్రోలు మదన గోపాల స్వామి ఆలయాన్ని మాధవరాయులు, బెక్కం, చిన్నమారూరు కోటల్ని నరసింగ రావులు నిర్మించారు.

వీటితో పాటు శింగవట్నంలోని శ్రీవారి సముద్రం, జటప్రోలు హజ్రత్ ఇనాయత్ షా ఖాద్రి దర్గా, అద్దాల మేడ, కొల్లాపూర్ లోని న్యాయ దర్బార్ గా పిలిచే గుండు బంగ్లా, జైలు ఖానాలను సురభి రాజులు వారి పాలనలో నిర్మించారు.



సురభి వంశస్థుల పాలనలో కొల్లాపూర్ ప్రాంతం చాలా అభివృద్ధి చెందింది. 1871 లో నిర్మించిన కొల్లాపూర్ రాజా బంగ్లాను చంద్ర మహల్, మంత్ర మహల్, రాణి మహల్గా విభజించి సుందరంగా నిర్మించారు.

140 సంవత్సరాల క్రితం నాటి మునసబ్ కోర్టు జిల్లాలోనే ప్రథమ న్యాయస్థానం ఇక్కడ ఉంది. కొల్లాపూర్ పట్టణంలో విశాలమైన రహదారులు, రహదారులకిరు వైపులా చెట్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆనాడే ఏర్పాటు చేసారు.

రచించాడు. సురభి మాధవ రాయలు విజయనగర రాజైన "అళియ రామరాయల" నుంచి జటప్రోలు సంస్థానాన్ని కానుకగా

పొందాడు.



జనరేటర్ ఉపయోగించి విద్యుత్తును వినియోగించిన ఘనత కూడా వారికే దక్కుతుంది. త్రాగునీటి సరఫరా పైపులైను ఏర్పాటు చేసి కుళాయిలు ఆనాడే ఏర్పాటు చేసారు.

18 వ శతాబ్దం కాలంలోనే జటప్రోలు సంస్థానాధీశుల అధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ధర్మాసుపత్రిని కూడా ఏర్పాటు చేసారు. హైటెక్ పరిజ్ఞాన వినియోగంలో సురభి వంశస్థులదే అంది వేసిన చేయి. సురభి వంశస్థులు ప్రపంచ విపణిలో ఏ కొత్త వస్తువు వచ్చినా వాటిని వినియోగించుకునేవారు.

వీరికి ఒక సొంత విమానం కూడా ఉండేదని. దానికి ఎయిర్ పోర్టుగా కొల్లాపూర్ పట్టణంలోని జఫర్ మైదానాన్ని ఉపయోగించినట్లుగా చెబుతారు.

సురభి రాజ వంశ వారసుడైన బాలాదిత్య లక్ష్మారావు (ఇతను సంస్థానం చివరి రాజు జగన్నాథరావు కుమారుడు) హైదరాబాదులో నివాసం ఏర్పరుచుకున్నారు. కొల్లాపూర్ సంస్థానానికి మంత్రిగా పనిచేసిన మియాపురం రామకృష్ణారావు ప్రముఖ బ్రాహ్మణుడు. వీరు గొప్ప కవి. ఎన్నో గేయాలు రచించారు.



ఇక్కడి మదనగోపాలస్వామి ఆలయం అతి పురాతనమైనదిగా పేరుగాంచింది. ప్రాచీన రాజుల భక్తిప్రవృత్తులకు నిదర్శనంగా మిగిలిన ఈ ఆలయం అడుగడుగునా సుందర శిల్పకళాశోభితంగా విరాజిల్లుతోంది.

విద్యుత్తు:

గ్రామంలో గృహావసరాల నిమిత్తం విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉంది. రోజుకు 7 గంటల పాటు వ్యవసాయానికి, 10 గంటల పాటు వాణిజ్య అవసరాల కోసం కూడా విద్యుత్ సరఫరా చేస్తున్నారు.

ఎలకూచి బాలసరస్వతి జన్మతః పాలమూరు జిల్లా వాడు కాకపోయినా, కాకలుదీరిన కవిగా ఘనతికెక్కినది మాత్రం పాలమూరు జిల్లాకు చెందిన జటప్రోలు సంస్థానములోనే. నెల్లూరు జిల్లా పొదిలి తాలుకాలోని ఎడవిల్లి అగ్రహారం వీరి జన్మస్థానం.

ఇతడు సా.శ. పదునారవ శతాబ్దము చివరను పదునేడు పుర్వార్థమున ఉండినట్లు చారిత్రక ఆధారములున్నవి. వీరు కొంత కాలం విజయనగరంలో గడిపారు.

తరువాత తెలంగాణలోని పర్తియాల సంస్థానానికి చేరుకొని రాజా జూపల్లి వెంకటాద్రి దగ్గర కొంత కాలం పనిచేసి, సురభి ముమ్మడి మల్లానాయుడి కాలంలో జటప్రోలు సంస్థానానికి చేరుకోని వారి కుమారుడైన సురభి మాధవరాయల ఆస్థాన కవిగా పనిచేస్తూ అక్కడే స్థిరపడిపోయాడు.సురభి మాధవరాయలు 17వ శతాబ్దికి చెందిన రాజకవి.
మహబూబ్ నగర్ జిల్లా జటప్రోలు సంస్థానాధిపతి. కల్వకుర్తి తాలుకాలోని సురభి ప్రాంతం వీరి పూర్వీకులది. ఈ సురభిని పూర్వం గోదలు అని, ప్రస్తుతం గోడల్ అని పిలుస్తున్నారు. విజయనగర రాజు వీర వెంకటపతి రాయల నుండి జటప్రోలు సంస్థానాన్ని పొందిన ' బింకోలుగండ ' బిరుదాంకితుడు ఇమ్మడి మల్లా నాయుడు వీరి తాత. చెన్నమ్మ, ముమ్మడి మల్లా నాయుడు వీరి తల్లిదండ్రులు. ఒక వైపు ప్రజారంజకంగా పాలన సాగిస్తూనే, మరో వైపు నిరంతరం సాహిత్య సముద్రంలో మునిగితేలిన గొప్ప పండితుడు.

పండితులకు అగ్రహారాలను పంచిపెట్టిన కవి పోషకుడు. జటప్రోలులో నాయుని పేటను, మదనగోపాల స్వామి మందిరాన్ని, మంచాలకట్టలో మాధవ స్వామి ఆలయాన్ని, సింగవటంలో నృసింహాలయాన్ని, మాధవరాయలపేటను, నరసింహసాగర తటాకాన్ని నిర్మించాడు. ఈ తటాకం వలన ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశాడని ప్రతీతి. అన్నిటికి మించి వీరు తెలుగు సాహిత్యలోకానికి చేసిన ఎనలేని మేలు ఎలకూచి బాలసరస్వతిని తన ఆస్థానంలో ఆదరించడం. భర్తృహరి "సుభాషిత త్రిశతి"ని తన తండ్రి మల్లా నాయుడు పేరు మీద 'మల్ల భూపాలీయం ' పేరుతో అనువదింపజేసి ఎలకూచి బాలసరస్వతికి రెండు వేల దీనారాలను

అందజేసిన కవి పోషకుడు. కవులను ఆదరించడమే కాకుండా స్వయంగా తానే కలం పట్టి కవిత్వం రాసిన కవి కూడా. 'చంద్రికాపరిణయం' పేరుతో ఆరు ఆశ్వాసాల గ్రంథాన్ని రచించాడు. 902 గద్య పద్యాలతో తీర్చిదిద్దాడు. సుచంద్రుడను రాజు తమిస్రాసురుడను రాక్షసున్ని చంపి, చంద్రికను పరిణయమాడటం ఈ కావ్యపు కథ. అవధానం శేషశాస్త్రి వెల్లాల సదాశివశాస్త్రితో కలిసి ఈ గ్రంథానికి టీకా రాశారు.

మాధవరాయల తండ్రి సురభి మల్లభూపాలుడు పద్మనాయకవంశానికి మూలపురుషుడైన బేతాళనాయకుడుకు 19వ తరం వాడు. ఇతని కుమారుడూ సురభి నరసింగరావు కూడా సంస్కృత కవి.

ఆంధ్రసాహిత్యములో గల అఖండపాండితీమండితము, అత్యంతకఠినమైన గ్రంథములలో ప్రథమగణ్యమైనది. పాలమూరు జిల్లాలో వర్ధిల్లిన జటప్రోలు (కొల్లాపురం) సంస్థానమున కధీశుడైన శ్రీ సురభి మాధవరాయలవారి చంద్రికాపరిణయ మహాప్రబంధము. కవిత్వములోను, శ్లేషలోను ఇది రామరాజభూషణుని వసుచరిత్రమునకు ప్రతిబింబమువలె ఉంటుంది.

కాని ఇందులో వ్యాకరణసాధ్యమైన విచిత్రపదప్రయోగములు తఱచుగా నుండుటచే దీని శైలి వసుచరిత్రమున కంటే కఠినమై పండితులకు కూడా దుర్భేద్యముగా నున్నది. మాధవరాయలు 16వ శతాబ్దిలో జటప్రోలు సంస్థానము నేలిన సర్వజ్ఞ సింగభూపాలుని వంశీకుడు. ఇట్లితడు రామరాజభూషణునకు సమకాలికు డగుచున్నాడు.

గ్రామంలో ఒక ప్రైవేటు బాలబడి ఉంది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 14, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు 9, ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు 8 ఉన్నాయి. 2 ప్రభుత్వ జూనియర్ కళాశాలలుఒక ప్రైవేటు ఆర్ట్స్ / సైన్స్ డిగ్రీ కళాశాల ఉన్నాయి.సమీప ఇంజనీరింగ్ కళాశాల వనపర్తిలో ఉంది.

సమీప వైద్య కళాశాల కర్నూలులోను, పాలీటెక్నిక్ వనపర్తిలోను, మేనేజిమెంటు కళాశాల నాగర్‌కర్నూల్లోనూ ఉన్నాయి. సమీప వృత్తి విద్యా శిక్షణ పాఠశాల వర్ధ్యాల్లోను, అనియత విద్యా కేంద్రం అచ్చంపేటలోను, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల నాగర్‌కర్నూల్ లోనూ ఉన్నాయి.

## అధ్యాయనం: పలితాలు

ఈ అధ్యయనం వల్ల మేము తెలుసుకున్న అంశాలు

ఇందులోని విషయాలను తెలుసుకున్నాం

1. కొల్లాపూర్ సంస్థానం యొక్క నిర్మాణము దాని శైలి గురించి తెలుసుకున్నాము
2. ఆనాటి కాలంలో కొల్లాపూర్ సంస్థానా దిశలో పరిపాలించిన విధానం గురించి పరిపాల చేసినటువంటి సంస్కరణల గురించి తెలుసుకుందాం
3. సంస్కృతి సంప్రదాయ పట్ల ప్రజలకు రాజులకు ఉన్నటువంటి అభిమానం గురించి తెలుసుకోవడం జరిగింది
4. ఈ సంస్థానంలో ఎంతోమంది కవులను పోషించారని తెలుసుకోవడం జరిగింది
5. ఆనాటి యొక్క జీవన విశిష్ట వైవిధ్యం గురించి వారు ఆదరించిన దేవం గురించి తెలుసుకోవడం జరిగింది
6. కాలంలో రాజులు వాళ్లవి సంస్థానానికి వెన్నెలైనా సేవ చేసి యుద్ధ విద్య యుద్ధంలోనూ ఎంతో నైపుణ్యాన్ని సాధించినటువంటి రాజులు వాళ్ళ వీరత్వానికి నిదర్శనంగా కొల్లాపూర్ సంస్థానం నిలిచిందని చెప్పవచ్చు కొల్లాపూర్ సంస్థానాన్ని వాళ్లు అనేక సంవత్సరాలు పరిపాలించి యుద్ధాలకు బెదరకుండా సంసానాన్ని నిరంతరం కాపాడినటువంటి సైనికులు దలాధిపతులు ఎందరో ఈ సంస్థనాన్ని నిదర్శనం గా నిలిచారు

## భవిష్యత్ సూచనలు:

1. కొల్లాపూర్ సంస్థానము ముందు తరాలకు ఇలాగే అందించాలని చెప్పవచ్చు
2. కొల్లాపూర్ సంస్థానం దాని ఆర్కిటెక్చర్ ప్రజలను అక్కడ వచ్చేటువంటి సందర్శకను ఎంతగానో ఆకర్షిస్తుందని చెప్పవచ్చు

3. భారత దేశంలో ఎన్నో సంస్థానాలు ఉన్న అన్నిటిలో ప్రత్యేకంగా ఈ కొల్లాపూర్ సంస్థానాన్ని అక్కడి ప్రజలు చాలా ఆదరిస్తారని చెప్పవచ్చు
4. తరాలకు సంస్థానాలను సంస్కృతి సంప్రదాయాలను వారికి చాటి చెప్పవలసిందిగా చెప్పాల్సింది మన బాధ్యత
5. ఆ సంస్థానం యొక్క నిర్మాణము చుట్టుపక్కల ఉన్నటువంటి బురుజులు, కోట గోడలు జైలుకాణాలు చాలా అద్భుతంగా ఉన్నాయి
6. అందులో ఎన్నో అంశాలు ధన్య రాతి సిలువలతోనే నిర్మించినటువంటి ఈ కోట ఎంతో అద్భుతమైన కట్టడం అని చెప్పవచ్చు ముందు తరాల కోడికంగా దీని ఇలాగే భద్రంగా అందించాలన్నది మా యొక్క ఆలోచన
7. ఈ కొల్లాపూర్ సంస్థానం కొల్లాపూర్ వాసులకు ఒక జీవనశైలికి నిదర్శనంగా నిలిచిందిచెప్పబడింది.

**Reference of babilography:**( గ్రంధాలు)


- "తెలంగాణ చరిత్ర సంస్కృతి "ఈ సుధారాణి హిస్టరీ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం హైదరాబాద్
- తెలుగు భాషా చరిత్ర వేముల సిమ్మన్న
- కరవీర మహత్యం ఎంవి సుబ్రహ్మణ్యం.